వారణాసి శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి
కధలు- కబుర్లు - విషయాలు.



Writers contact no. 9908482191

15.యుద్ధము ఆగి పోదని వార్తలు **11-07-26**

ఇవాళ్టి మన రేడియో వార్తల్లో "అమెరికా దేశము - తమదేశానికి సంబంధిన పేట్రియాటిక్ క్షిపణులను తయారు చేసుకునే లైసెన్సు ఉక్రేన్ దేశానికీ ఇచ్చిందని చెప్పారు"

ఉక్రేన్ ఈ లైసెన్సు పొందిన నాటినుండి అంటే ఆ క్షిపణుల డ్రాయింగ్ లు పొందిన నాటి నుండి - టెక్నాలజీ పరంగా రెండు సంవత్సరాల కృషి తర్వాత కానీ ఉక్రేన్ స్వయంగా ఈ క్షిపణులు తయారు చేసుకో లేదు అని, . చేసుకున్నాక వారు రాశ్యాని ని దీటుగా ఎదుర్కొంటారని" ఓ విదేశీ టీవీ వార్తలలో విశ్లేషించారు . ఈ రెండు సంవత్సరాల లో ఉక్రేన్ వారు వీటిని తయారు చేయటానికి అవశర మైన ఫ్యాక్టరీ కట్టుకుంటారు అని కావచ్చు .

పై వార్తలను బట్టి రష్యా ఉక్రేన్ యుద్ధము - ఉక్రేన్ దేశము స్వయంగా పేట్రియాటిక్ క్షిపణులను తయారు చేసుకొని రష్యా మీద వేసేవరకూ

ఆగకూడదని లేదా మరి 2 నుండి మూడేళ్లు కొనసాగాలని, అమెరికా కోరుకుంటున్నట్లు మనము భావించాలి . ఇదే కాక తమ పేట్రియాటిక్ క్షిపణులను ఎదుర్కొనే ఇంకా పెద్దపైన క్షిపణులు రష్యా వద్ద రహస్యంగా ఏవన్నా ఉన్నా వా ? అనేది ప్రాక్టికల్ గా యుద్ధ భూమిలోచూడటానికి గానూ అమెరికా - రష్యా మరియూ ఉక్రేన్ యుద్ధము ద్వారా ప్రయస్తున్నదని కూడా మనము గ్రహించ వచ్చు .

ఉక్రేన్ దేశము ఈ పేట్రియాటిక్ క్షిపణుల లైసెన్సు ను జపాన్ లో "మిత్సుబుషి" కంపెనీ వారి ద్వారా తయారు చేయించుకుంటాము" అని ప్రకటించింది . దీనిని జపాన్ టీవీలు ప్రముఖంగా చెప్పాయి . ఇది వారి దేసనానికి గర్వకారణం కాబట్టి వారు ప్రముఖంగా చెప్పారు . ఈ సందర్భాన్ని అనుసరించి "మిత్సుబిషి" అనే జపాన్ కంపెనీ వారి గొప్పతనము ఏమిటో వివరిస్తూ ఓ వ్యాసము కూడా రాస్తాను .

సరే –పేట్రియాటిక్ క్షిపణి వున్నదని - అది వయా ఉక్రేను గా రష్యా మీద పడనుందని - రష్యాకు బహిరంగంగానే తెలుసు .లేదా రష్యా కి తెలియ చెప్పారు .

ఈపాటికే రష్యా వారు దీనికి దీటైన క్షిపణిని తయారు చేసి ఉండవచ్చు . లేదా ఉక్రేన్ వద్ద అది వుంది కాబట్టి - పేట్రియాటిక్ క్షిపణికి రెట్టింపు శక్తీ గల మరొక క్షిపణి తయారు చేసి ప్రయోగించవచ్చు . దీన్ని చూసి నాకా అమెరికా ఇంకో క్షిపణిని తయారు చేయవచ్చు .

నా ఉద్దేశ్యంలో మనము గమనించాల్సి నది ఏమిటంటే " అమెరికా ఇదివరకటిలా తన గూఢ ఛారులను రష్యాకి పంపి రష్యా వారి క్షిపన్ల వ్యవస్థ మీద సమాచారం సేకరించే విధానినికి స్వస్తి చెప్పి యుద్ధరంగంలో నే వాటిగురించి న ప్రాక్టికల్ సమాచారం సేకరించటానికి నిర్ణయించుకొన్నది అని "

యుద్ధరంగంలో పైకి ఎగసి నేలమీదనో, సముద్రములోనో పడే క్షిపణుల శకలాలను దొరికించుకుని వాటిని విశ్లేషించి సమాచారం తెలుసుకోవటమే చవక అని అమెరికా అనుకుంటున్నదేమో ? ఈచవక బేరంలో మనుషుల ప్రాణాలకు ఏమీ విలువ లేదని గమనించాలి .

రచన సేకరణ ఆవరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .

14. వరి చేలో దయ్యాలు **{ రైస్ ఫీల్డ్ డెవిల్స్ }** **11-07-26**


NHK WORLD
JAPAN





జపాన్ లో వరి పంటను సాగు చేసే రైతులు - తమ పొలంలో వరి నారు తో పాటు వరికి సంభందించిన వే ఐన ఇతర జాతుల వరి మొక్కలను కూడా నాటుతారు .మామూలు వరి మొక్కల ఆకులూ పచ్చని రంగులో పెఋగుతాయి. ఇతర జాతుల వరి మొక్కల ఆకులు నలుపు లేదా ఇతర ముదురు రంగు లో పెరుగుతాయి. మొక్కలు నాటే సమయంలోనే , తమ వరి పొలం ఒక చిత్తరువు రూపం తీసుకునేటట్లు , జపాన్ రైతులు ప్లాన్ చేస్తారు . మీరు పైన చూసే ఫోటోలు అవే .

వరి పంట ఎదుగుతున్నపుడు దానిమీద పక్షులు దాడి చేయకుండా నూ, పక్షుల నుండి వరి పంటని రక్షించేందుకు ఒక మనిషిని కాపలా పెట్టె అవసరం తప్పించుకోవటానికి అని పురాతన జాపనీస్ రైతులు తమ వరి పంటయే ఒక మనిషి రూపంలోకి ఎదిగేటట్లు ప్లాన్ చేసేవారు . మొదటిలో ఈ ముఖాకృతులు దయ్యాలా మొఖాలలాగా ఉండేవి . వీటిని “ రైస్ ఫీల్డ్ డెవిల్స్” అంటారు .

ఈనాటి జాపనీస్ రైతులు తమ పురాతన సంప్రదాయాలను తిరిగి గుర్తు చేసుకుంటూ “ రైస్ ఫీల్డ్ డెవిల్స్” కు బదులు “రైస్ ఫీల్డ్ ఫొటోస్” ని తయారు చేస్తూ వుంటారు . దీనిలో మనకు తెలిసేదేమంటే - జాపనీస్ రైతులు తమ పూర్వీకుల జ్ఞనాన్ని గౌరవించి ఇప్పటికీ

అమలులోకి పెడుతూ మరుసటి తరానికి అందిస్తూ వున్నారని - మరియూ ఎంతో పురాతన మైన వరి వంగడాలను కాపాడుకంటూ వస్తున్నారు అని .

భారత దేశంలో అయితే పురాతన కాలపు నాటి ఎన్నో వరి వంగడాలు కనుమరుగై పోయాయి . ఇంత ఎందుకు? మన చిన్నతనం లో ఎన్నో రకాల బియ్యం లభించేవి . ఇప్పుడు అవేవీ లభించవు . ప్రజలు ఇష్టపడి తినే తెల్లని సన్నని మెత్తని అన్నాన్ని ఇచ్చే వరి వంగడాలు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి .

రచన సేకరణ ఆవరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

13 ఆర్యుల కోసం హిట్లర్ వెతుకులాట . **24-06-26**

మృగాలన్నింటి లోనూ సింహము , పక్షులు అన్నింటిలోనూ , హంస , నెమలి ఉన్నట్లు . మనుష్యులలో సింహము వంటి మనుష్యుల జాతి ఉండదా ? సింహము అనే జాతిని మృగరాజు గా ఉద్దేశించిన వాడు మనుష్యుల పాలిట రాజుగా వుండదగ్గ ఒక మనుష్య జాతిని పుట్టించలేదా ? అన్న ప్రశ్నలు వచ్చాయి . ప్రశ్నలు సహేతుకంగా వున్నాయి , కాబట్టి ఈ ప్రశ్నలకు తమకు తోచిన ఊహలకొద్దీ సమాధానాలు చెప్పినవారు అనేకులు వున్నారు .మృగ జాతిలో సింహములాగా మనుష్యజాతిలో ఆర్యులు అని హిట్లర్ అనుకునే వాడని మనము పోల్చుకుందాము. హిట్లర్ వీరిని “మాస్టర్ రేస్” “నోబుల్ క్లాస్” అన్నాడు .

“మేము ఆర్యులము” అని చెప్పుకున్న జాతి ప్రజలు వున్నారు కానీ ఆర్యులు మృగరాజులాగా సృష్టి కాలేదు. . మనుష్యులందరిలోనూ ఉన్నతులు /రాజాలు అనతగ్గ వారు సృష్టి అయినారు , వారినే ఆర్యులు అంటారు – అని హిట్లర్ నమ్మకము . ఈ నమ్మకం తో , రెండో ప్రపంచ యుద్ధము మొదలు కావటానికి ముందు నాజీ హిట్లర్ ఐదుగురు సభ్యులు కల ఓ జర్మన్ బృందాన్ని టిబెట్ కు పంపాడు . వీరు ఆర్యుల యొక్క మూలాలను కనిపెట్టే పనిపై టిబెట్ వచ్చారు. ఆర్యులు రష్యా లోని యుక్రెయిన్ ప్రాంతానికి చెందిన వారు అని చెరిత్ర ఒప్పుకున్నది . కానీ . వీరు ఏ రష్యా పైపో , యుక్రెయిన్ పైపో పోకుండా ఆర్యుల మూలాల కోసం టిబెట్ కే ఎందుకు వెళ్లారు ?

హిట్ల నమ్మకం ప్రకారంఆర్యన్లు అనే జాతి ప్రజలు రష్యా ప్రాంతమునుండి జెర్మనీ ప్రాంతానికి వలసలు వచ్చిన వారు కాదు . Scandinavia అనే ప్రాంతము వారు అక్కడనుండి జెర్మనీకి వలస వచ్చారు .

స్కాండినేవియా అంటే Sweden, Norway, మరియూ Denmark అనే మూడు దేశాలను కలగలిపి చెప్పటానికి వాడే మాట . ఈ స్కాండినేవియా దేశాలు “నోర్డిక్ “ దేశాలు అనే

జాబితాలోకి కూడా వస్తాయి . హిట్లర్ ప్రకారం ఈ స్కాండినేవియా ప్రజలు 1500 ఏండ్ల క్రితమే ఇండియా ముఖ్యంగా నార్త్ ఇండియాలోకి చేరుకున్నారు . వీరు ఇండియాలో స్థానికులైన నల్ల రంగు వారితో వివాహ సంభందాలు ఏర్పరుచుకుని - ఆర్యుల రక్తములో ని పవిత్రతను భంగ పరిచారు { ఈ ఆలోచన కారణంగా ఇండియాలోని ఆర్యుల పట్ల హిట్లర్ కు ఏ గౌరవమూ ఉండేది కాదు }

Adolf Hitler కు ఆర్యులు రష్యా వైపునుండి వచ్చారనే నమ్మకం ఉండేది కాదు . నాజీ సిద్ధాంతాలన్నీ— రాష్యాని రష్యా ని తక్కువ చేసి చూపటం మీదనే ద్రుష్టి పెట్టి ఉండటంవల్ల , నాజీ సిద్ధాంత కర్తలు Nordicism- నార్డిజం అనే ఒక కొత్త సిద్ధాంతాన్ని అభివృద్ధి పరిచారు . ఈ సిద్ధాంతము ప్రకారము స్కాండినేవియా వున్న వారే అసలైన ఆర్యులు .

స్కాండినేవియాన్ దేశాలలో సుదీర్ఘ కాలం పాటు{ మూడు నుండి 7 నెలలవరకూ} గడ్డకట్టించే చలికాలమే ఉంటుంది . ఇట్లాంటి చలిలో బ్రతుకుతున్నధైర్యవంతులు ఆర్యులు కాక ఎవరవుతారు ? అన్న ఆలోచన మీద Nordicism నడుస్తుంది . ఇంతే కాక స్కాండినేవిన్ దేశాలలోకి , ఆర్యులు ఎక్కడనుండో రాలేదని, అక్కడే సృష్టించ బడి అక్కడే పెరిగిన జాతి అని చెపుతుంది .

Nordicism సిద్ధంతాన్ని నమ్మే హిట్లర్ స్కాండినేవియా లో పుట్టి జెర్మనీకి చేరిన వారి వల్ల నే జర్మన్ల పుట్టుక జరిగిందని , స్కాండినేవియాన్ జాతి వారు ప్రపంచాన్ని పరిపాలించటానికి పుట్టిన జాతి కాబట్టి వీరిని "ఆర్యులు"అని పిలవాలన్నాడు . ఆర్యులు ముఖ్యంగా ఇండియా చేరిన ఆర్యులు తాము పాలించటానికి పుట్టిన జాతి అని చెప్పుకున్నారు కాబట్టి - అదే పంథాలో స్కాండినేవియా సంతతి ఐన జెర్మన్లు పాలించటానికి పుట్టిన జాతి కాబట్టి – జెర్మన్లను ఆర్యులు అనే బిరుదుతో పిలవాలి అన్నట్లు హిట్లర్ చెప్పుకొచ్చాడు .

ఇక హిట్లర్ తమకు మూల పురుషులైనా ఆర్యులకోసం వెతకమని తన మనుషులను టిబెట్ కె ఎందుకు పంపాడు అంటే ? టిబెట్ మరియూ స్కాండి నేవియా దేశాల వాతావరణం దరిదాపు ఒకే రీతిగా ఉంటుంది. ఇవి ఒకదానికి ఒకటి 6300 కిలోమీటర్ల దూరంలో వున్నప్పటికీ కూడా .

ఒక పుక్కిటి పురాణం కదా ప్రకారము , దేమునికి కోపం వచ్చి అట్లాంటిస్ అనే నగరాన్ని నీటిలో ముంచి వేస్తాడు .అప్పుడు అట్లాంటిస్ ప్రజలు దేముడు తమను తిరిగి తిరిగి ముంచకుండా ప్రపంచములోని ఎత్తైనప్రాంతమైన టిబెట్ కు వెళ్లి పోయాబు .ఇది ఒక కధ .దీనిలో నిజమున్నట్లు చెరిత్ర కార్లు ఒప్పుకోరు .

పైన చెప్పిన అట్లాటిస్ నగరము స్కాండినేవియన్ దేశాలలో ఒకటైన స్వీడన్ లో ఉండేదని Olaus Rudbeck అనే అయన ఒక సిద్ధాంతము చేసి ప్రజలను నమ్మించాడు . ఈ నమ్మకం మీద ఆధార పడి న హిట్లర్ , స్కాండినేవియన్ దేసమైన స్వీడన్ లోని పురుషులు అట్లాంటిస్

వదిలి టిబెట్ పోయారు కాబట్టి, జర్మన్ జాతి ఏర్పడటానికి కారణమైన స్కాండినేవియన్లు టిబెట్ లో వుంటారు అని నమ్మి తన మనుషులను అక్కడికి పంపాడు . అంతే గాని ఇండియా మరియూ ఇరాన్ లో వున్నా ఆర్యులు టిబెట్ లో వున్నారు అని కాదు .

ఈ ఆర్యుల సంగతి వదిలి వేస్తే , జెర్మన్లు భారతీయుల వేదాల పట్ల విశేషమైన శ్రద్ధ కనపరిచి , వాటిని పరిశీలించి/ అధ్యనం చేసి ఎంతో లబ్ధి పొందారని మనకో నమ్మకం ప్రచారంలో ఉంటుంది . అసలు నాజీ జెర్మన్లు వేదాల జోలికి ఎందుకు వచ్చారు ?
దేముని గురించి /దేముని తత్వము గురించిన కొన్ని ప్రశ్నలకు అలౌకిక సమాధానము కనుగునేందుకు , జర్మనీ భాషకు సంస్కృతానికి పోలికలు కలుగ చేస్తున్న మాటలు ఏమిటో కనుగొనటానికి , జెర్మన్లు వేదాలను ఉపనిషెత్తులను చదివారు . ఈ చదవటం ద్వారా వారికి ఇంతవరకూ పరిచయం లేని “ఆత్మా” “కర్మ”   అనే దానిగురించి తెలుసుకున్నారు . ఆత్మను Brahman అనికూడా అంటారు . దీనిగురించి జ్ఞ్యానము వున్నవారే బ్రాహ్మణులు. .

పైది ఒక్కటే కాక జెర్మనీలోని యూనివర్సిటీలు అన్నీ నాజీ జెర్మన్ల కోసం అనేక నూతన సిద్ధాంతాలకు ప్రాణం పోయాల్సిన పరిస్థితి ఉండేది . కొత్త సిద్ధాంతాలకు పునాదులు కనుగొనాలన్న ఉద్దేశ్యంతో జెర్మన్లు వేదాలను చదివారు . ఇంతవరకే నిజం .

జెర్మన్లు వేదాలను చదివి విమానాలు , బాంబులు వంటివి తయారు చేసి ఏదో లబ్ధి పొందినట్లు అనేకులు నమ్ముతారు .వాదిస్తూ వుంటారు . రాస్తూ వుంటారు . నమ్మిస్తూ వుంటారు . కానీ అది నిజంకాదు . మనను పాలించిన బ్రిటిష్ వా. వారికి కూడా వేదాలు అందుబాటులో వున్నాయి కదా ? . మరి వారు కూడా వేదాలను వాడుకున్నట్లు ఎవరూ చెప్పరేమిటి ? అని ఆలోచించండి .నిజం తెలుస్తుంది .
వేదాలను చదివిన జెర్మన్లు - వేదాలలో ప్రస్తావించ బడిన స్వస్తికా గుర్తును తమ సొంతము చేసుకొని దానిని నాజీ ఇజానికి గుర్తుగా వాడుకున్నారు అంతే . వేదాలు అనేక సార్లు - స్వస్తి అనే మాటను చెపుతాయి . దీని అర్ధం మీకు వేదాల యొక్క రక్షణ లభించు గాకా అని .
వేదము స్వస్తిక గురించి చెబుతుంది కానీ దాని ఆకారము ఏమిటో స్పష్టము చేయదు .
ఆందువలన నేడు మనము చూసే స్వస్తికా చిహ్నము ఎన్నో పరిణామ క్రమాలకు లోనై రకరకాలుగా చిత్రింప బడుతుంది .

చరిత్ర గురించి హిట్లర్ ద్రుష్టి వేరేగా ఉండేది . హిట్లర్ దృష్టిలో ఆర్యులు అనగా పాలించటానికి పుట్టిన జాతి వారు }   వీరు ఇండియాలోకి మరియూ ఇరాన్ లోకి వెళ్ళి ఉండవచ్చు గానీ– వారు అక్కడి నాగరికతలను మాత్రమే వృద్ధి చేశారు .వారు ఏ చోట ప్రవేశించినా గానీ స్థానిక జాతులతో సంపర్కం పెట్టుకుంటూ ఆర్యుల రక్తాన్ని మలిన పరిచి తమ గొప్పతనాన్ని కోల్పోయారు. .

హిట్లెర్ మరియూ అతని అనుచరుల నమ్మకం ప్రకారం స్కాండినేవియా దేశాల లో పుట్టిన ప్రజలు తమ జాతి యొక్క స్వచ్ఛత నిలబెట్టుకున్నారు . జాతి యొక్క స్వచ్ఛత నిలబెట్టుకున్నారు కాబట్టి వీరు మిగతా జాతులకన్నా గొప్పవారు . గొప్పవారు కాబట్టి వీరు ప్రపంచాన్ని పాలించటానికి తగిన వారు . ప్రపంచాన్ని పాలించటానికి తగిన వారు కాబట్టి స్కాండినేవియాన్ జాతి ప్రజలు ఆర్యులు అవుతారు .

Germans వేదాలను అధ్యనం చేసి, వేదాలలోనుండి విమానాలు , ఆయుధాలు నిర్మించటంలో ఎన్నో సాంకేతిక విషయాలు గ్రహించారని మనము అనుకుంటూ ఉంటాము /నమ్ముతూ ఉంటాము నిజానికి అలాంటిది ఏదీ జరగలేదు . జరిగిందని చెప్పటానికి తగిన సాక్ష్యాలు లేవు .
సరే ఇంత ఎందుకు ? తాము వేదాల నుండి సాంకేతిక విషయాలను గ్రహించామని జెర్మన్లే ఒప్పుకోరు. కానీ దీనికి వ్యతిరేక దిశలో భారతీయలు తమ నమ్మకాలు ఏర్పరుచుకున్నారు .

జెర్మనులు వేదాలను అధ్యయనం చేసి కొత్త ఆధ్యాత్మిక భావాలకు మాత్రమే రూప కల్పన చేసుకున్నారు .వేదాలను అధ్యయనం చేసినాక జెర్మన్లు German Romanticism అనే ఒక సిద్ధాంతానికి ప్రాణం పోశారు .ఈ సిద్ధాంతం మోక్షము సాధించటం కోసం ప్రయత్నించటం , ,భావోద్వేగాలతో ఉండటం , ఊహించుకుంటూ ఉండటం .ప్రకృతి యొక్క అందాన్ని ఆరాధించటం , వంటివి చేయాలనీ ప్రతిపాదిస్తుంది. Romanticism అనేది rationalism రేషనిజం అనే పై ఎదురు దాడి వంటిది . rationalism అంటే reason మరియూ logic ద్వారా జ్ఞనాన్ని పెంపొందిచుకోవటం అనే సిద్ధాంతము .

పై సంగతి ప్రకారం - హిట్లర్ మానుషులచే రూపొందించ బడిన Romanticism అనే సిద్ధాంతము -జెర్మన్లు ఎక్కువగా నూ- తర్కంతోనూ ఆలోచించకుండా నిరోధిస్తూ ఉంటుంది .హీటర్ కి కావాల్సింది అదే కాబట్టి అయన Romanticism నే ప్రోత్స హించాడు .

నా ఉద్దేశ్యం— ఎవరూ ప్రత్యేకించి అడగక పోయినప్పటికీ , ఇండియ న్లు Romanticism న్నీ ప్రేమించి rationalism ని తుంగలో తొక్కుతూ వుంటారు .అందువల్ల భారతీయులలో అనేక పిచ్చి నమ్మకాలూ వుంటుంటాయి . సరే పాలకులు కూడా వారి సొంత ప్రయోజనాల కోసం rationalism బదులు Romanticism నే ప్రోత్సహిస్తారు . దీని ఫలితమే జెర్మనీ వారు మన వేదాలను చదివి ఎంతో సాంకేతిక ప్రగతి పొందింది అని నమ్మటం .అంతా వేదాలలో నే వుంది అని నమ్మటం .

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి సొంత పరిశోధనాత్మక రచన

12 మా సైన్సు మాస్టారు   22-06-26

మా వూరు వుంది కదా ? దాని పేరు అమరావతి . ఆ వూళ్ళో ఒక స్కూల్ వుంది కదా ? దాని పేరు శ్రీ రామకృష్ణ హిందూ హై స్కూల్ . నేను పుట్టి శ్రీ రామకృష్ణ అని పేరు పెట్టుకొని ఆ స్కూల్ లో చదివి , వూరికి పేరు తేవాలని ఆశపడ్డ వారెవరో ఆ స్కూల్ కట్టారు .

సరే మన పేరున ఓ స్కూల్ కట్టి పెట్టి ఉంటే నేను అందులో చదవక తప్పదు , వూరికి పేరు తేకా తప్పదు కదా అని నిర్ణయించుకొని అక్కడ ఆరో తరగతి తో ప్రారంభించి ఫదో తరగతి దాకా చదివి , బొటా బోటి మార్కులతో ఫ్యాస్ అవుతూ ఒడ్డుకు పడ్డాను .

మేము ఎనిమిది చదువుతుండగా అనుకుంటాను ఒక కొత్త సైన్సు మాస్టారు నియామకం అయినాడు . ఈ వుద్యోగం రాగానే అయన పెళ్లి ఐంది .
అయన భార్య పేరు ఏందో గానీ , పంతులమ్మ అంటాము . పంతులమ్మ గారికి పెళ్లి అయినాక బంధుత్వాలు చూస్తే ఆమె మా అమ్మకు . మా పెద్దమ్మకు కూతురి వరుస కలిసింది . అందువల్ల ఆమె మా ఆమ్మ దెగ్గరికి వచ్చి తన తల్లి తో మాట్లాడినట్లు మాట్లాడేది.

ఒకనాడు మా ఆమ్మ " ఏమిటే మీ అయన ఎప్పుడూ వంట ఇంట్లో వుంటున్నాడుట . ఏదన్నా ప్రేవేట్లు చెప్పుకొని నీకు బంగారం చేయించచ్చుకదా ? అన్నది . ఆమె కాపురం గుట్టు కనుక్కోవాలని అట్లా అన్నది అనుకుంటాను . పంతులమ్మగారు ఇంకా కొత్త పెళ్లికూతురే కాబట్టి గుట్టేమీ లేకుండా ,ఇట్లా అన్నది " కాపురం పెట్టిన మొదట్లో నేను పొయ్యి మీద పాలు పెట్టి అవి పంగి పోయే సరికి కంగారు పడి ఒత్తి చేతులతో గిన్నె దింపేసి చేతులు కాల్చుకున్నాను . అందుకని అయన పాలు పొంగి పోకుండా ఏదన్నా సైన్స్ కనిపెడతానని వంటింట్లోకి రావటం మొదలెట్టారు . పాలు పెట్టగానే ఆయన వచ్చి అందులో , కర్పూరమో , కరివేపాకో , తోటకూరనో తమల పాకులో , పచ్చి మిర్చీలో, జీలకర్రానో. పసుపూ , కుంకుమ పువ్వో , యాలుకలో జీడీపప్పో , ఇలా ఏవి దొరికితే అవి వేసి అవి వేస్తే పాలు పొంగటం ఆగుతుందా లేదా అని ప్రయోగాలు చేయటం మొదలెట్టారు .అట్లా ఏదన్నా కనిపెడితే నోబుల్ వస్తుందని కూడా అన్నారు . పాల మీద ప్రయోగాలతోనే కాలం వెళ్లి పోతుంటే – ఇక ఆయనేమి ప్రేవేట్లు చెపుతారు . నాకేమి బంగారం చేయిస్తారు ? " అని నిట్టూర్చింది.

అప్పుడు మా అమ్మ " అమ్మాయి నీకు చాలా చిక్కు వచ్చి పడింది . బి ఏ చదివిన దానవు నీ కాపురం నువ్వే దిద్దుకోవాలి " అన్నది .

పంతులమ్మ గారు బి ఏ కాబట్టి అప్పుడప్పుడూ ఓల్డ్ ఇంగ్లీష్ పుస్తకాలు కూడా చదివేది . మేము చూసాము . అంటే ఆమెకు కూడా బుర్రవుంది , అందులో ఉపాయాలు వుండే వీలువుంది అని చెప్పటమే ఆమె ఇంగ్లీష్ పుస్తకాలు చదువుతింది అని చెప్పటం లోని నా ఉద్దేశ్యము.

పంతులమ్మగారు మూడు నెలల పిల్లాడి ని ఎత్తుకుకుని పుట్టింటినుండి తిరిగొచ్చి , వాడికి ఆరు నెలలు నిండినాకా మరొక సారి మాఇంటికొచ్చింది . సంభాషణ పంతులమ్మ గారి మొగుడుమీదకు పోయింది ఇక పోక తప్పదు అన్నట్లు .

పంతులమ్మ నవ్వి " కాపురం గట్టి పడ్డది ది కాబట్టి ఆయనను హద్దుల్లో పెట్టేసాను . ఇప్పుడు అయన పాల జోలికి రావటం లేదు " అన్నది.

" ఓసి నీ పాసు కూలా , ఎం చేసావే ? అని మా అమ్మ ఆశ్చర్యం చూపించింది .

అప్పుడు పంతులమ్మ " నేను ఒక ఇంగిలీషు పుస్తకంలో చదివి అదేదో దేశంలో*చేసినట్లు చేసాను - కాన్పు ఐ వచ్చినాక ఆయనకోసం ప్రతి రోజూ చెకోడీలో చెక్క గారిలో, లావు కారప్పొస నో చేయటం మొదలెట్టి . స్కూలునిండి రాగానే ఆయన ముందు పెట్టటం మొదలెట్టాను. నోటికి అందించి ముచ్చట్లకు దిగి "ఈరోజు ఎవర్తినన్నా కన్నెత్తి చూసారా ? అని తప్పక అడిగే దాన్ని . అప్పు డేమిటంటే , నేను చేకోడీని ఆయననోటి లోకి ఎంతవరకూ అందించానో అంతవరకూ మాత్రమే ముక్క అయ్యేటట్లు కొరకగలిగితే అయితే ఆరోజు అయన ఎవర్తినీ కన్నెత్తి చూడనట్లు . అయన కోరుకుడికి చేకోడి రెండు కన్నా ఎక్కువ ముక్కలైతే ఆయన ఎవర్తినో చూసి మనస్సులో పెట్టుకున్నట్లు రుజువు . ఇట్లా చేసి ఆయన ఎవర్తినన్నా చూసి నాట్లు రుజువు కనపడగానే – ఆయనకు వేపుడు పెట్టటం మొదలెట్టాను . అంతే అయన ఇక వంటిటి కళ్ళే రావటానికే దడుస్తున్నారు. నేను హాయిగా వున్నాను " అన్నది.

" ఓర్నీ ఆ ఇంగిలీషు ముండలు ఏమి చేసారని నువట్లా చేసావే ? అని మా అమ్మ అడిగింది.

" అక్కడైతే , గోధుమ పిండితో అరిసెల లాంటి అప్పచ్చులు చేసి , అవి బాగా పెళుసుగా ఉండేట్లు , నోట్లో వేసుకుంటే కారకరలాడేట్లు, వేపుతారు. అవి వండినపుడు ఆ ఇంగిలీషు దాని భర్త — వాటిని తప్పక తిని తీరాల్సిందే .
లేదంటే విడాకులే . మొగుడు తిన్నపుడు ఆ అప్పచ్చి రెండే రెండు ముక్కలైతే , ఆరోజు అతడు ఏ ఆడదాన్నీ కన్నెత్తి చూడ లేదు అంటానికి రుజువు . అప్పచ్చి రెండు కన్నా ఎక్కువ ముక్కలైతే ఆరోజు ఆ మొగుడు ఎవత్తెనో చూసి చొంగ కార్చుకున్నాడు అనటానికి కి రుజువు . అప్పచ్చి మూడు ముక్కలైన రోజున ఇక వాడికి వేపుడె " అదీ విషయం అని పంతులమ్మ

నవ్వింది . కాపురం గట్టి పడ్డాక మొగుడిని చూసి ఆడవాళ్లు నవ్వే నవ్వు నవ్విన౹దని ఇప్పుడు నేను అనుకుంటాను .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ .

11.నిర్దయా మూర్తులు. **21-06-26**

అంబులెన్సు మీద మీకెన్నో మంచి అభిప్రాయాలు ఉండవచ్చు .నేను కాదనను. కానీ, నాలుగైదు సార్లు అంబులెన్సు ఎక్కిదిగిదిగి నాక , నాకు కలిగిన అభిప్రయాలను బట్టి ఇది రాస్తున్నాను .

అంబులెన్సు వాళ్ళు నిర్దయా మూర్తులు . నా భార్యను ఒక హాస్పిటల్ లో చూపిస్తూ ఉండగా ఒకడొచ్చిడాక్టర్ గారితో " అంబులెన్సు రిపేర్ ఐ వచ్చిందండి " అన్నాడు " అయితే ఈ పేషేంటును హార్ట్ ఇన్స్టిట్యూట్ కి తీసుకెళ్లి తీసుకురా " అన్నాడు . మా ఆవిడా కూచుంటాను అన్నా వినకుండా వాడు ఆమెను పడుకో పెట్టి మమ్ము ఆమె పక్కన కూచోపెట్టి , కుయ్ కుయ్ అని సౌండ్ వేస్తూ మమ్మల్ని ట్రాఫిక్ లోనుండి దాటిస్తూ హార్ట్ హాస్పిటకు తీసుకు పోయాడు .హాస్పిటల్ బిల్లులో రానూ పోనూ అంబులెన్సు చార్జీ 3000 రాసారు . ఇచ్చాము. డ్రైవర్ మామూలు 200 ఇచ్చాము. దూరము 2 కిలోమీటర్లు.

రెండొవసారి అంబులెన్సు తెచ్చిన వాడు " దారిలో పేషేంట్ మరణిస్తే చార్జీ పెరుగుతుంది అండీ . అందుకని ఆక్సిజెన్ పెట్టించుకోండి " అని సలహా ఇచ్చి వాడే ఆక్సిజెన్ పెట్టి హంగామాచేసి మానుండి డబ్బు పిండేసాడు .పేషేంట్ ఎంత ఆక్సిజెన్ పీల్చిందో లెక్కలేదు .

మరొక సారి గ్వనమెంట్ అంబులెన్సు వాడు వచ్చాడు ." ఈ పేషెంట్ ను గవర్నమెంట్ హాస్పిటల్ లో గానీ చేర్చుకోరు. మీరు కాదంటే మాకు తెలిసిన ప్రైవేటు హాస్పిటల్కు వెడదాము అన్నాడు . కాదు కాదు అని మేము మాకు తెలిసిన హాస్పిటల్ కు వెళ్ళాము .వాడు గొణుగుడు ఆపలేదు . చివర్న మాదెగ్గిర మామూలు అడిగాడు .ఇవ్వక తప్పని విధంగా మమ్మల్ని పీడించి ఒత్తిడి చేసి తీసుకున్నాడు .

ఒకసారి, మరొకసారీ అంబులెన్సులో నే ఆమెను ఇంటికి తేవాల్సి వచ్చింది .
రేపో మాపో చచ్చి పోయే వారికి గౌరవ వందనంగా , డాక్టర్లు అంబులెన్సు ఇస్తారు / రాస్తారు /చెబుతారు . నిర్దయా మూర్తులైన అంబులెన్సు వారు బత్తాయి జ్యూస్ పిండటానికి ఇదేసమయము అన్నట్లు గబుక్కున .అప్పటికప్పుడే ఒక కట్టు గా ఏర్పడ్డారు ఎవడూ కూడా 25 వేలకి తగ్గలేదు . అంత నాలుగు కిలోమీటర్ల లోపే అయినా సరే . చావబోయే వారి కోసం

ఏడవాలా ? వీళ్ళ మధ్య చిక్కుకున్నాము ఏమిటా? అని ఏడవాలా అనేది అర్ధం కాక ఏడ్చాము .

ఏలూరు, తిరుపతి ,హైదేరాబద్ గోవేర్నమేంటు హాస్పిటల్ లోనుండి డిశ్చార్జి ఐ వచ్చే రోగులమీద వీరు చూపే అమానుషత్వం గురించి కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో చూసాను. అందుకని ఆఊరి పేర్లు మాత్రమే రాసాను .
ఏ వూర్లో పెద్ద హాస్పిటల్ ఉంటే దానికి అంబులెన్సు ఉండటం మామూలైంది .

అంబులెన్స్ వారి దురాగతాల పాలైన పుణ్యాత్ములు కొందరు ఫ్రీ అంబులెన్సు సర్వీసు ఏర్పాటు చేస్తారు . వున్నా ఆస్తులన్నీ అమ్మి ఓ ఫ్రీ అంబులెన్సు సర్వీస్ ఏర్పాటు చేసి తోటి మానవులను৷ రక్షిందామని నేను చాలా సార్లు అనుకున్నాను . అట్లా వుండింది వాళ్ళ దెబ్బ .

మొన్నొక సారి మేడ మీద నుండి కిందపడిన చిన్నపిల్ల వాడిని అంబులెన్సు లో వేసుకొని హాస్పిల్ కి వెళ్ళాము . వాడు చని పోయాడు. వాడిని అంబులెన్సు లో హాస్పిటల్ లోకి చేర్చిన అంబులెన్సు వాడి నెంబర్ ఉంటే మళ్ళీ వాడికే ఫోను చేసాము . వాడు ఎంతో మంచి వాడు కాబట్టి ఇట్లా వివరించి చెప్పాడు " చిన్న పిల్లల డెడ్ బాడీ కోసం పోటీ ఎక్కువండీ .అందుకోసం వేరే అంబులెన్సు లైను ఉంటుంది . చిన్నపిల్లల డెత్ లో ఎంతో ఎమోషన్ , ఎంతో సారో , ఎంతో సెంటి మెంటు ఉంటాయి . ఎక్కడ ఏడుపు ఉంటే అక్కడ డబ్బులు ఎక్కువ ఉంటాయి కాబట్టి మా యూనియన్ వాళ్ళు ఆకేసుల విషయంలో బండి సీరియల్ తప్పనివ్వరు. సీరియల్ లో లేని బండిని లోనికి పోనివ్వరు . మేమే నిర్దయులము అనుకుంటే వారు మాకన్నా మహా ముదురులు , మహా నిర్దయా మూర్తులు.. . వారిని కంచుతో చేశారా అని మీకే అనిపిస్తుంది . అందుకని .... మోసుకుంటూ వచ్చేయండి " అన్నాడు .

అప్పుడప్పుడూ పిల్లల సేవాలని భుజాల మీద మోసుకు పోతున్న వారి ఫోటోలు పెరర్లో సోషల్ మీడియాలో వస్తూ ఉంటాయి అంటే అది ఈ ఈ నిర్దయా మూర్తుల దయవల్లనే .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి అనుభవాల్లోనుండి ఓ సొంత కథ .

10.పరేషాన్ లో పద్మనా భమ్ గారు **19-06-26**

పద్మ నాభం గారు అనే మా "భమ్" గారు పరేసానీ లో ఉన్నట్లు గా కూచొని వున్నాడు .

" ఏమయిందనీ అలా వున్నారు ? "

“ ఉద్యోగం లో నుండి రిటైర్ ఐయ్యే ముందు యూనియన్ లో పని చేసేసి “శ్రామిక బంధు “ అని పిలిపించు కున్న వాడిని . వాడిని నన్ను వాడెవడో వచ్చి “శ్రామిక శత్రు” అని పిలిచి దుయ్యబట్టాడు .అదే మనసులో గుచ్చుకొంటోంది “

“అంత అన్యాయం అలా ఎలా జరిగిందంటారు ?

“ మా ఇంట్లో వున్నా నీళ్ల మోటారు స్విచ్ వేయగానే నీళ్లు పోయటం లేదు . పోస్తే పోస్తుంది లేకపోతే లేదు . అందుకని మోటార్ రిపేర్ పనులకోసం కోసం ఎదురు చూస్తూ సెంటర్ లో నుంచునే మెకానిక్ లు వుండే సెంటర్ కెళ్ళి ఒకడిని పట్టు కొచ్చాను .వాడు నాతొ పాటుగా వచ్చి కాళ్ళ చెప్పులు మాఇంటికి మూర దూరం లో వదిలి “ సార్ మీ ఇంటి మీద జై శ్రీ రామ్ అని రాసారు . అట్లా రాయక పోయినా గానీ మీ ఇల్లు రామాలయం లాగా పవిత్రం గా వుంది అందుకే చెప్పులు కాళ్ళతో ఇంటి దాకా రాబుద్ధి కాలేదు “ అన్నాడు.

ఇంతలో మా ఆవిడా ఇంట్లోనుండి వచ్చింది . ఆ మెకానిక్ గాడు “ నమస్తే నమ్మా లక్ష్మి దేవమ్మ గారు . మీ పేరు ఏందైనా గానీ మీరు కాలెండర్ మీది లక్ష్మి దేవిలా వున్నారమ్మా .” అన్నాడు .

ఆమె వెనుక నా మనుమడు మనుమరాలు , వాళ్ళ వెనుక మాకోడలు వచ్చారు . ఆ మెకానిక్ గాడు ముందుకు దూకి మా మనుమళ్ల స్కూల్ బాగ్ లు గుంజు కొని ,“ నేనుండగా ఈ బుజ్జోల్ల చేత స్కూల్ బేగులూ ఎందుకు మోయిస్తారమ్మా ? నేను లేనా . నేను వెళ్లి పిల్లల్ని బస్సు ఎక్కించి వస్తాను “ అన్నాడు .

మా కోడలు ముందుకొచ్చి “ వద్దులే .. నేను వాళ్ళని బస్సు ఎక్కించి పాల పాకెట్ తెచ్చుకోవాలి అన్నది . అందుకు వాడు “ నేను వున్నాను గా అమ్మా .. మీరెందుకు నడిచి అలిసి పోవటం ? . లేత తమాల పాకులా వున్నారు . ఎండిపోతారు “ అన్నాడు

సరే వాడు మోటారు విప్పా దీసాడు . ఎపార్టుకు ఆ పార్టు విప్పి పెట్టాడు . ఇదుగో ఈ వైరు ఎట్లా కాలిపోయిందో చూడండి అన్నాడు . ఈ బేరింగ్ తిరిగి తిరిగి అరిగి పోయింది అన్నాడు . ఆ వైండింగ్ కాలి పోయింది అన్నాడు . మీరు మొండికేసి మోటార్ ని అలానే వాడుతూ ఉంటే అది బాంబు పేలినట్లు పేలేది. టయానికి నన్ను పిలిచి మంచి పని చేసారు . ఇలాంటి నాణ్య మైన మోటార్లు ఇప్పుడు రావటం లేదు “అన్నాడు. ఆరోజుల్లో గొప్ప తెలివి కాలోళ్ళందరూ ఇదే మోటార్ కొనుక్కునే వారు అన్నాడు .

చివరికి " సారూ మోటార్ కు పార్ట్ లు తేవాలండి 5 వేలు కావచ్చు . డబ్బు ఇస్తే పోయి తెస్తాను . ప్రతి పార్టుకు 5 సంవత్సరాల గ్యారెంటీ వున్నవి తెస్తాను . అట్లా అయితే మీ మోటారు ఇంకో 5 ఏళ్ళు గారెంటీగా నడుస్తుంది " అన్నాడు .

ఇంత పద్ధతి కల వాడిని ఇంత మంచి వాడిని ఎందుకు శంకించి పాపం చేసుకోవాలని 5 వేలు వాడి చేతుల్లో పెట్టాను . వాడు అదే పోత పోయినాడు .
నేను మరునాడు అదే సెంటర్ కి వెళ్లి వాడి కోసం అడిగాను .

అక్కడ వున్నా వాళ్ళు అసలేమీ జరిగిందని వివరం తెలుసుకున్నారు . నేను వివరంగా చెప్పాను . మోసపోయాను అన్న దుగ్ధ కొద్దీ నా మనసులోని కోపాన్నంతా వెలిగక్కాను . నాతో వచ్చిన నా కొడుకు అంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు . ఈ వీడియో చూసిన వాడొకడు మా వీడియోని ఖండిస్తూ ,"శ్రామికులు బతికే తీరును బట్టబయలు చేసి, వారికి బ్రతుకు తెరువు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్న ఈ శ్రామిక శత్రువు నశించాలి " అంటూ ఇంకో వీడియో పెట్టాడు . మా వీడియోకి వంద లైకు లు వస్తే , వాడి వీడియోకి 1000 లైకులు వచ్చాయి . బ్లిక్ సపోర్ట్ ఇట్లా వుంది అని తెలుసుకున్నప్పటినుండి నేను ఇట్లా పరేషాన్ లో వున్నాను " అని చెప్పి "భమ్" గారు ముగించాడు .

" అంతే నండీ — వాళ్ళు మేము " ఇట్లాగే బ్రతుకు తాము" అనంటే మనము వాళ్ళని అట్లాగే బ్రతక నివ్వాలి . మధ్యలో మనకెందుకు చెప్పండి ఈ పారేసానీ" అని చెప్పి నేను ఆయనను ఓదార్చి వచ్చాను . ఆయనతో వున్న పనిని రేపటికి వాయిదా వేసుకొని వచ్చాను .

" ఏది ఏమైనా " ఇదేంటి ఇట్లా ?" అని ఎవడినీ అనటానికి అడగటానికి వీలు లేని రోజులు వచ్చాయి . వస్తాయని బ్రహ్మం గారు చెప్పారో లేదో ?

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ

.

చేయాలనుకున్నది చేయటం 21-06-26

ఏదన్నా చేయాలి అనుకుంటే చేసిన దాకా నాకు నిద్రపట్టదు .
మా బిల్డింగ్ లోనుండి వచ్చిన debris ఇంటి ఎదురుగా పడివుంది .ఒక ట్రాక్టర్ అయన వచ్చి ఆ డెబ్రీస్ ను చూసి అది ఒక ట్రాక్టర్ ను మించిన లోడ్ అని చెప్పి , కూలీ ఎంతవుతుందో అంచనా చెబుపుతాను అని చెప్పి అంతే పోయినాడు . అది తీయించేయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా కూలీలు దొరకక , విసిగి పోయి , ఆ పనిఏదో నేనే చేద్దాముఅని నిర్ణయించుకున్నాను . పని ఒక ట్రాక్టర్ లోడ్ కు మించిన పని.

19-06-26 న నేను ఒక్కడి నే పూనుకొని ఆ డెబ్రీస్లో కొంత ను సంచుల్లోకి ఎత్తుకొని, ఆ సంచులు నా హోండా యాక్టివా మీద పెట్టుకొని ఊరి అవతల పారా పోసి వచ్చాను ..మూడు గంటలు ఏకధాటిగా కష్టపడి నా మనసుకు తృప్తి నిచ్చే ఫలితం సాధించాను .

నేను ఇట్లా కష్టపడ్డానని తెలిసి ఆ మరునాడు 20-06-26 న మా అబ్బాయి హైదరాబాద్ నుండి వచ్చి నా పనిలో సాయం గా దిగాడు - నేను డెబ్రీస్ ను బ్యాగ్లలో నింపి ఇవ్వగా అతను దాన్ని డిస్పోజ్ చేసి వచ్చాడు . ఇట్లా ఇద్దరమూ కలిసి 50- 60% పని అవగొట్టాము .ఇటుతరువాత రోజుకు కొంత చొప్పున నేను దీన్ని 100% క్లియర్ చేయ గలను అనుకున్నపుడు, పనికి విరామము ఇచ్చాను. .

21-06-26 వచ్చింది .ఇంటిముందు ఒక పెద్ద పూల కుండీ కట్టించాము . అందులో పూలమొక్కలు, చెట్లు పెట్టాలని మా అబ్బాయి ముచ్చట . ఈ పూలకుండీ లోకి పోయటాని కని ఓ ట్రాక్టర్ నల్ల మట్టి ముందుగానే తెప్పించి ఉంచాము . దీన్ని తీసి పూలకుండీలోకి పోయటానికి కావాల్సిన కూలీలు కూడా దొరకలేదు . ఎవరు వచ్చినా రాకపోయినా మట్టి ఎత్తి కుండీలోకి పోసి మొక్కలు పెట్టేద్దాము , చేద్దాము అనుకున్న పని చేసేద్దాము అని మా అబ్బాయి అన్నాడు .నా లాంటి ఆలోచనలే అతనిలో వున్నాయి అన్నట్లే గదా ?

21-06-26 ఉదయం 6 గంటలకు , వెళ్లి బొచ్చా పారా పట్టుకుని బయలు దేరివెళ్లి , మట్టిని ఎత్తి కుండీలో పోసి - ఫది గంటలలోపే - మేము తెచ్చిపెట్టుకున్న మొక్కలు ఆకుండీలోపెట్టేసాము. మీరు ఫొటోలో చూస్తున్నది ఆ మొక్కలే . ఆ కుండీనే . వరుసగా జరిగిన పై పనులలో నేను, మా అబ్బాయి చెమటలు కక్కి మరీ చేద్దాము అనుకున్న పని చేసాము . మా మనసు కోరింది మా శరీరము చేయగలిగింది .

మనసు కోరినది శరీరము చేయగలగటము సామాన్య విషయము కాదు .అది మన బుద్ధి మరియూ శరీరము యొక్క సంయుక్త సమర్ధతను తెలియ పరుస్తుంది . ఉదాహరణ ఏమిటంటే ఇది కారు ముందు ఛెక్రాలు , వెనుక చక్రాలు ఒకే గీత పై పోవటం లాంటిది లేదా కారు కుడి చెక్రము ఎడమ చక్రము ఒకే విధంగా నడవటం లాంటిది .

పై పని చేసేటప్పుడు ఒక రైతు అటు వచ్చాడు . అతడు మా కళ్ళే చూసి "రైతుల ఇండ్లల్లోని పిల్లలే ఇట్లా పనులు చేయటంలేదు . మీరు చేసుకుంటున్నారు " అన్న భావం వచ్చేట్లుగా మమ్మల్ని పలక రించాడు . ఆ గ్రేట్ కంప్లిమెంట్ టూ అవర్ వర్క్ అనుకున్నాను .

పై పని చేస్తూ బాగా చెమటలు కార్చి నాక "అవర్ ఫిసికల్ స్టాండర్డ్స్ మీట్ అవర్ సోల్స్ డిమాండ్స్ అని, నా కుమారుడుకూడా నా ఆలోచనా మార్గాన్నే తొక్కాడు . కావాల్సింది ఇదే " అని, నేను సంతోష పడ్డాను .

పైన డేట్స్ ఎందుకు ఇచ్చాను 19-06-26 అనేది నాకు 65 సంవత్సరాలు పూర్తి ఐన రోజు . 20-06-26 నాకు 66 వ సంవత్సరం మొదలైన రోజు .21-06-26 నా 66 సంవత్సరపు తొలిరోజు . ఈ మూడు రోజుల్లో నూ నా మనసు కోరింది నా శరీరం చేసి పెట్టింది . సో నేను హాపీ .



9. దేవునికి సులువు కలిగించాలి . **18-06-26**

మా ఇంటి బాతురూము లోకి ఒక తేలు వచ్చింది . జాన పొడుగున బొద్దు గా నల్లగా చేవదేలి భయంకరంగా వుంది . ఇది ఇవాళనే కాకుండా ఇంతకు ముందు రెండు మూడు సార్లు వచ్చింది .అప్పుడు దాన్ని అదిరిచ్చి బెదిరిచ్చి బయటకు పోగొట్టాను .

ఇవాళ మళ్ళా 4 తడవ వచ్చింది .కాబట్టి అది ఈ బాత్ రూమ్ గోడ బొక్కల్లో నే ఏక్కడో కాపురం పెట్టింది , అని నమ్మకం కలిగింది.

పిల్లలు , మనుమలు మనుమరాళ్లు విజిట్ చేసే బాత్ రూంలో తెలు కాపురం వుండాలనుకొవటం నాకు చికాకు తెప్పించింది .ఒక వెడల్పు మూతి గిన్నె తెచ్చి ఆ తెలుపై బోర్లించి ఆ తేలును ఆ గిన్నెలోకి పట్టి దాని మీద మూత పెట్టాను . దీన్ని ఏమి చేద్దాము ? అని అలోచించి ఏమీ తోచక , ఆ గిన్నె తీసుకెళ్ళి ఎత్తైన మా ఇంటి ప్రహరీ గోడ మీద పెట్టాను .

తేలును చంపితే జీవహింస . బుద్ధుడు ఒప్పుకోడు. దాని దారిన దాని వదిలేస్తే ? మన పిల్లలకే తేలుకాటు పడవచ్చు . దీనికి మా ఆవిడా ఒప్పుకోదు . అందుకని ఏమి చేతమా ? అని ఆలోచిస్తూ కూచున్నాను .“ఆ గిన్నెలో ఎదో ఉందనుకొని , పిల్లి గానీ కాకి గానీ , కోతి గానీ ఆ గిన్నెను పడదోస్తే , ఆ మూత ఎగిరి పోయి- తేలు వెళ్లి పోతుంది కదా ? ఎట్లా అని పించింది. .

“సరే ఈ తేలు గురించి మనము చేయాలనుకున్నా దేదో రేపు చేద్దాము “ , ఈ లోపుగా దేముడు ఏమి చేద్దామనుకున్నాడో అది చేస్తాడులే. మనము వెయిట్ చేద్దాము ” అని నాకు నేను సమాధానం చెప్పుకుని నా ఆలోచనలకు విరామము ఇచ్చాను .

ఇంతలో నాలోని బుర్ర నిద్రలేచి “ ఆ తేలును ఆ గిన్నెలోనుంచి క్యారీ బ్యాగ్లో కి వేసి కట్టి బయట రోడ్ పారవేస్తే దానిమీదకు ఏ కారో , బండో ఎక్కి ,దరిద్రం వదిలి పోయేదిగా “ అని అన్నది . ఈ బుర్రకు ఆపొసిట్ పార్టీ ఐన ఆత్మ గబుక్కున నిద్దుర లేచి “ నువ్వు చేసింది కరెక్టు . ఆ తేలుకు ఆయువు ఇవ్వాలని దేమునికి ఉంటే, తేలు వున్నా ఆ గిన్నె పై కాస్త గాలి విసిరి గిన్నెను క్రిందకు పడదోసి తేలును రక్షిస్తాడు . అదే నువ్వు తేలును క్యారీ బ్యాగ్ లో వేసి మూతి కట్టి వేసి దాని రోడ్డు మీద పారవేస్తే - దాన్ని రక్షించటానికి గానూ దేముడు ఎదో కొంచెమైనా కష్టపడవలసి వస్తుంది. ఏదన్నా ప్లాన్ వేయవలిసి వస్తుంది . కానీ అయన రక్షించ దలుచుకంటే ఏ విధంగానేయినా రక్షిస్తాడు . కానీ నువ్వు ఇప్పుడు మొత్తం మీదా నువ్వుదేముని పనిని సులువు చేసావు “ అన్నది .

మనమైనా అంతే , దేముడు మనపట్ల తీసుకొనే నిర్ణయాలు సులువుగా తీసుకోవటానికి వీలు అయ్యేట్లు ప్రవర్తిస్తూ జీవిస్తూ ఉండాలి . బ్రతికేది దొరలా బ్రతికినా సరే దొంగలా బ్రతికినా సరే ఒక్కే రకంగా బ్రతకాలి . పగలు అది రాత్రి ఇది అన్నట్లు గా బ్రతకొద్దు . అట్లా చేస్తే భగవంతుడు మన గురించి నిర్ణయాలు తీసుకొనే టపుడు, ఆయనకు లభించే సులువు తగ్గి కష్టం పెరుగుతుంది . ఆయనకు మీరు ఏ సులువు ఇవ్వక ,కష్టం ఇస్తే , అయన తనకష్టం కొద్దీ మీ ముడ్డి కాల్చేస్తాడు అని ప్రపంచం లోని మతాలన్నీ చెపుతాయి .
జగమే మా య బ్రతుకే మాయ . వేదాలలో సారం ఇంతే నయా …

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ .

తేలును ఆ మరునాడు తీసుకెళ్లి దానికి సహజ ఆవాసము అనుకున్న చోట వదిలి వేసాను .
ఈ కొత్త చోట అది కొత్త సహచరి / షహచరుడుని కనుగొని నా చేతిలో పడ్డందుకు నన్ను
తిట్టకుండా సంతోషిస్తుంది అని ఆశిస్తాను .

8. ఆఖరి ప్రయత్నం **17-06-25**

ఐ సి యూ లోనుండి డాక్టర్ గారు బయటికివచ్చి " రోగి పరిస్థితి చాలా క్రిటికల్ గా వుంది .
మనం ఆఖరి ప్రయత్నాలు చేయాలి . రోగి తరఫు దెగ్గర బంధువులను పిలవండి అన్నాడు"

దెగ్గర వాళ్లకి వాట్సాప్ లు ఇవ్వటానికి ఒకాయన రంగం సిద్ధం చేసుకున్నాడు .

రోగి గారి పెద్దకొడుకు వరదా చార్యులు" ఓ గిన్నెలోనికి నీటిలో కర్పూరము తులసి ఆకులు
వేసుకొని ఐ సి యూ లో కి పోయాడు .

ఏమి చేస్తున్నారు ?" అని అడిగాడు అక్కడి డ్యూటీ డాక్టర్.

పెద్ద డాక్టబు గారు ఆఖరి ప్రయత్నాలు చేద్దామన్నాడు . అందుకని ఆఖరి ప్రయత్నంగా తులసి
నీరు మా నాయనా గారి నోటిలో పోస్తాను "

ఈయన ఇట్లా అంటుండగానే పెద్దడాక్టర్ గారు వచ్చాడు . వచ్చి " ఆఖరి ప్రయత్నం అంటే ఇది
కాదండీ . చేతికి పెట్టిన సెలైన్ బాటిల్ తీసివేసి ,
ఆ బాటిల్ ప్లేసులో సెల్ఫోన్ వేలాడకట్టి దాని ఛార్జింగ్ లేదా డేటా కేబుల్ ని ఆయన అరచేతిలో
పెట్టి గుప్పిట మూసివేస్తాము . ఇదే మేము చేసే ఆఖరు ప్రయత్నమూ .. దీనికి ఈనాటి సైన్సు
ఒప్పుకున్నది . " అన్నాడు.

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ.

7. మంచి వాళ్లకు మంచి వాడు **16-06-2**6

మా మిత్రుడు సుభాష్ చంద్ర," శభాష్ చెక్క గానుగల నూనెలు" అనే చిన్న కుటీర ప్రరిశ్రమ పెట్టాడు . ఇప్పుడు అందరూ ఆ నూనెల వెంట పడ్డారు కదా అందులో ఎదో పావుకోవచ్చని ఆ పరిశ్రమ పెట్టి శ్రమిస్తూ వున్నాడు .

నేను మిత్రుత్వం కొద్దీ అక్కడికెళ్లి కూచుని , అతను లేనపుడు క్యాష్ కౌంటర్లో కూడా కూచుని కాలక్షేపం చేస్తూ వుంటాను .

వున్న నలుగురు వర్కర్లలో రవి గాడే కాస్త చురుకైనా వాడు .
నేను క్యాష్ కౌంటర్లో కూచుని వాడిని పిలిచి " మీ ఓనర్ గారు ఎంతైనా మంచి వాడు . మీరంతా ఆయనతో మంచిగా ఉండాలి . చెప్పా పెట్టాకుండా డ్యూటీలు ఎగవేయవద్దు" అన్నాను

వాడు వెంటనే "అట్లా ఎట్లా కుదురుతుందని ? ఓనరుగారు మేము రోజు గంట రొండు గంటల పాటు పని తపిపంచుకుంటూ తిరిగినా ఏమీఅనరు . అలాగే నెలకు నాలుగు రోజులు డ్యూటీ కీ ఎగనామాం పెట్టినా మా జీతాలు మాకిస్తారు . ఇట్లా గా ఓనరు గారు ఎంతో మంచి వారు . ఆ మంచి వారితో మేము మంచిగా ఉండాలంటే అదే నెలజీతానికి ఆదివారాలు కూడా వచ్చి పని చేయాలి . రోజుకు గంటో అరగంటో ఎక్స్టా డ్యూటీ చేయాలి . ఇట్లా గా మేము మంచిగా ఉంటే అయన మంచిగా ఉండటానికి వీలు పడదు . ఆయనకు మంచి వాడని పేరు రావాలనుకుంటే , మీరు మంచి వాళ్లకు మంచి వాళ్ళు దొరకాలని కోరుకోవద్దు అండీ " అన్నాడు

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ .

6. పెద్ద ప్లానింగే   15-06-23

ఇది ఎన్నడో జరిగిన సంఘటన . ఇప్పుడు చెపుతున్నాను .

ఒకానొక నాడు ఒకానొక పెద్దమనిషి మా ఇంటికి వచ్చాడు . మా వాడికి వాళ్ళ పిల్లని ఆఫర్ చేయవచ్చా లేదా అని తెలుసుకోవటానికి వచ్చాడు .ఊరక రారు మహాత్ములు అన్నట్లు వచ్చాడు . ఇంకేముంది మన పిల్లవాడి బయో డేటా జీతము నచ్చి మాట్లాడుకోవటానికి వచ్చాడని మేము సంబర పడ్డాము .

అయన ఎంతో కలుపుగోలు తనంతో ఇట్లా చెప్పాడు "నేను నా భార్య ప్రేమించి పెళ్లి చేసుకున్నాము . ఆమె కులమూ గోత్రము ఏమిటో అడగకుండానే పెళ్లి చేసుకున్నాను .ఇప్పటికీ ఆమె కులమేమిటో నాకు తెలీదు . ఆమె కులమేమిటో ఆమె మరిచి పోయేట్లు చూసుకున్నాను . ఇద్దరు పిల్లల్ని కన్నాను . ఇద్దరూ ఆడపిల్లలే . మొదటి అమ్మాయి ఎవరినో

ప్రేమించి పెళ్లి చేసుకుంది . ఆ అబ్బాయి కులమూ మతమూ గోత్రము ఏమిటని మేము అడగలేదు .మా అమ్మాయీ అతనిని అడగలేదు . ప్రేమించటం లో వున్నా ఆనందము ఏమిటో మాకు తెలుసు కాబట్టి మేము ఆ పిల్లకు అడ్డు చెప్పలేదు . రెండో పిల్లకు కూడా ఎవరినన్నా ప్రేమించుకునే స్వేచ్ఛ ఇచ్చాము . కానీ ఆ పిల్ల ఎవరినీ ప్రేమించలేదు . అందుకని సంభందాలు చూస్తున్నాము . ఇదిగో మా బయోడేటా అని ఒక కాగితం ఇచ్చాడు .అది ఇంతకు ముందు మేము చూసి వాళ్ళను కాంటాక్ట్ చేసిన విషయమే .

ఆయన కులము బ్రాహ్మణా అని . గోత్రము మా గోత్రము కాదు. అని బయో డేటా లో ఉంది .

ఏది ఎట్లా చచ్చినా పిల్లవాడికి పెళ్లి అవటం ముఖ్యము , ప్రతి దారి తొక్కి చూడదగ్గదే అని అలోచించి "అవేమీ మాకు అడ్డంకి కాదు - మీరు చెప్పండి " అంటే అయన మళ్ళా ఇట్లా చెప్పాడు .

" పెద్ద అల్లుడు నాన్ బ్రాహ్మణా . ఏదన్నా పండుగకు మా ఇంటికి అతడు మీ అబ్బాయి వచ్చినపుడు మీ వాడు మా పెద్ద అల్లుడిని అన్నయ్య అని పిలవాలి. మీ వాడు మా అమ్మయి ఏమి ఫంక్షన్స్ చేసినా మా పెద్దల్లుడుని అతని భార్యా పిల్లల్ని వాళ్ళ అమ్మానాన్నలను తప్పకుండా పిలిచి మీ ఫ్యామిలీ లో కలుపుకోవాలి "

ఒకే నండి " ఇంకా?"

" ఇంకా నా అంటే మాకు ఇద్దరూ ఆడపిల్లలే కాబట్టి , మా అంత్య క్రియలు అల్లుళ్లే చేయాలి . మా ఆవిడ నోన్ బ్రాహ్మినా కాబట్టి ఆమె అంత్యక్రియలు పెద్దల్లుడు చేస్తాడు . నేను బ్రాహ్మణుడు కాబట్టి మీ అబ్బాయి నాకు అంత్యక్రియలు చేయాలి . ఎందుకైనా మంచిదని ముందే చెపుతున్నాను "

" చాలా పెద్ద ప్లానింగే" అని మేము గుటకలు మింగాము .

ఈ సంభందం - ఆంధ్రాలోని ఇంకొంతమందికి కూడా తగిలి ఉండవచ్చు ను అని . వారు ఇలా రాయలేక పోయి ఉండవచ్చు ను , అని అనుకుంటూ వున్నాను .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత అనుభవం .

5. చవట సింహం . 11-06-26

మీ పని మీరు సొంతగా చేసుకో లేనపుడు, అది తప్పని సరిగా చేసుకోవాల్సిన పై ఐ పోతుంది . ఈ తప్పనిసరి పనిని మరు నిమిషంలోనే చేసేయాలన్న ఉత్సాహం మీలో పొంగులు పారుతుంది .

ఎవరో పనోడి దెగ్గరకు పెడతాము. వాడు అదీ ఇదీ మాట్లాడి "రోజుకు ఇద్దరు మనుషులను పెట్టుకుంటే ఐదు రోజుల పని అండీ" అని నమ్మిస్తాడు.పని ఎంత పెద్దదో కూడా వాడే వివరించి చెపుతాడు . మనము నమ్ముతాము

" అబ్బా మేమింత ఘనమైన పని చేయ బోతున్నాము కదా? " అని మనము గర్వించేట్లు చేయటమే వాడు చేసిన పని . వాడే ఇంకొంచము ఆగి 'మీరు ఫది మందిని ఒకే రోజు పనిలో పెట్టుకుంటే ఆ పని ఒక్కరోజులో ఐ పోతుంది . అని అంటాడు .

సరే అదే నిజము . ఎందుకంటే మన చిన్నపుడు మన లెక్కల మాస్టారు " ఒక మనిషి ఒక గోడను ఫదిరోజులలో కడితే – ఫదిమందికలిసి అదే గోడను ఎన్ని రోజుల్లో కడతారు ? అని అడిగితే మనము 'ఒక్కా రోజులో " అని రాసి ఆ కొషెనుకు నూటికి నూరు మార్కులూ తెచ్చుకున్నాము . మన కొచ్చిన మార్కులబట్టి చూస్తే మనము మాట్లాడుకుంటున్న పని వాడు మనమిచ్చిన పనిని ఒక్క రోజులో చేయటం ఖాయం కాబట్టి వాడికేమనము పని నిస్తాము .

అయితే ఆ పని మనము అనుకున్నట్లు ఒక్కరోజులో పూర్తి కాదు . రోజూ ఫది మంది చప్పున మూడు రోజులు చేస్తారు .

ఎందుకు ఇట్లా అవుతుంది ? అంటే ఫదిమంది మనుషులు రంగంలోకి దిగి పనిని ఫది ముక్కలు చేసి తీసుకొని ఎవడి ముక్కను వాడు పక్కవాడిమీదకు నెట్టేస్తాడు . వాడు నెట్టేయించుకుంటాడు . ఫది మంది పని వాళ్ళ మీద మీరు పెత్తనం చేసేటపుడు ,ఎవరు ఏపని ఏపని చేస్తున్నారో , ఎవరు మూలకు నెట్టేస్తున్నారో మీరు చూడలేరు . మీ పెత్తనం ఫెయిల్ ఐ మీరు చవట ఐ పోతారు . ఇట్లా అవుతుందని వాళ్లకు తెలుసు . మీకు తెలీదు .

రోజూ ఇద్దరి చొప్పున ఫది మందితో పూర్తయ్యే పని రోజూ ఫది మంది చొప్పున మూడు రోజులలో 300 మందితో   చేయించుకున్నందున మీరు చవట అయినారు తప్ప బుర్రలేక కాదు .

ఇప్పుడిట్లా చూడండి . ఒక సింహం వేటకు వెడుతుంది .వెళ్లి ఓ జింక వెంట పడుతుంది . దీనికి విరుగుడుగా జింకల మంద లోని కొన్ని జింకలు చెల్లాచెదురుగా , క్రిస్ కాసుగా అంటే గందరగోళంగా సింహం ముందు నుండీ   ఫది దిక్కులకు పరుగెత్తిసింహం   దృష్టిని

పలువిధాలుగా మళ్లించి అసలు జింకను తప్పిస్తాయి. . అవి నిజంగా గందరగోళ పడ్డాయా? లేక సింహాన్ని గందర గోళ పరిచి దాని ద్రుష్టి పది దిక్కులకూ మరల్చి , వేటి దారిన అవి తప్పించుకుని పారి పోవటానికి అట్లా చేశాయా? అన్నది పరమాత్మునికే తెలుసు. ఇందులో సింహం చవట ఐంది .

మీరు సింహం - మీ పని వాళ్ళు జింకలు అనుకుంటే – లాగానే మీరు అనుకోని , 10 మంది మనుషులు మీకింద పనిచేస్తూ ఉంటే , మిమ్మల్ని చవటాని చేయటానికే వాళ్ళు పనిచేస్తూ వుంటారు . చవట చేతుల్లో పడ్డ పని అంత తొందరగా పూర్తి కాదు కూడా .

సింహం కూడా చవట ఐంది కదా ? . అందువల్లమీ కింది పనివాళ్ల చేతుల్లో మీరు చవట కావటం మీకేమీ లోపం కాదు.

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ .

4.యోగా ప్రియా **09-06-26**

యోగ ఆచరిన్చాలి దాన్ని మీ జీవన విధానం చేసుకోవాలని గౌర్మెంట్ వాళ్ళు చెప్పి చెప్పి చెప్పినాక ఆంధ్రులలో యోగా ప్రియులు 80% కి చేరారు .

సరే ఇప్పుడు కథ ఏమిటంటే –పద్మ నాభ రావుగారని వున్నాడు . అయన కింద

330 స్లీపర్ బస్సు లు వున్నాయి . అందులోకి ఎక్కిన పాసెంజర్లు, బసు స్పీడ్ గా పోతోందని , నింపాదిగా పోతున్నది అని, డ్రైవర్ ని సతాయించి అతనికి బీపీ లేపుతున్నారు .

పోలీసులు , ఆర్ టీ ఓ వాళ్ళు తగులుతారు అనుకున్నపుడు నింపాదిగా నూ, ఎవరూ లేరు అనుకున్నపుడు స్పీడ్ గాను వెళ్లండని పద్మనాభ రావుగారే డ్రైవర్లకు చెప్పాడు .

బీపీ తెచ్చుకున్న డ్రైవర్ ల వల్ల పద్మ నాభరావు గారి కి మూడుకోట్ల నష్టం కనపడ్డది .

అప్పుడు పద్మనాభ రావు గారు, పాసెంజర్ల మీద ఒక చిట్కా గా , తన బస్సుల్లో యోగ ప్రవేశ పెట్టాడు .ప్రతి బస్సులో నూ కండలు తిరిగిన గండర గండడు ఒకడు యోగా టీచర్ గా ఉంటాడు . పాసెంజర్లు ఎక్కి గమ్యంలో దిగే వరకూ , ఈ యోగా టీచర్ ప్రయాణీకులను బ్రతిమాలో , బామాలో , దడిపించో , బలవంతంగా నైనా సరి యోగ చేయిస్తాడు . యోగ అనేది సెంట్రల్ గౌవేర్న మేంట్ సబ్జెక్టు కాబట్టి దీనిమీద ఎవరూ ఏమీ అనటానికి వీలు లేకపోయిన్ది .దీనికి తోడు స్టేట్ గవర్న మెంట్ కూడా ఇందుకు సహకరించింది. యోగా గొడవలో పడ్డాక పాసెంజర్లు బస్సు ఆగి ఉన్నదా ? ముందుకు సాగుతున్నాదా ? అనే విషయము కూడా

పట్టించుకోవటం మానివేశారు . చివరికి ఏమిటంటే బస్సులో యోగా గ్రాండ్ సక్సెస్ ఐ పద్మనాభరావుగారి తలనొప్పులు ఎన్నో వదిలి పోయాయి .

మాకు రైలు లో కూడా యోగా కావలి అని కోటి మంది సంతకాలు చేసి రైల్వే మినిస్టర్ కి లెటర్ పంపారు .అప్పుడు ప్రతి రైలు లోనూ ఒక ఏ సి కోచ్ యోగా కోసం వేశారు .ఈ కోచ్ లో అంతా ఫ్లోర్ నే ఉంటుంది , సీటు బెర్తులు వుండవు . యోగా ప్రేమిలు అందులోకి వెళ్లి వాళ్లకు ఇష్టం వచ్చినంత సేపు యోగా చేయొచ్చు అన్నాఋ . ఏ సీ కావాలనుకున్న వారు దీన్లోకి దూరి, కిక్కిరిసి కూచొని యోగాను దిగ్విజయం చేశారు .

విమానాల్లో కూడా యోగా వుండాలని డిమాండ్ వచ్చింది . ఒక పెద్ద విమానం ఇండియా నుండి అమెరికా వోతున్నది అనుకోండి . ఆ విమానం పక్కనే ఓ పిల్ల విమానం ఎగురుతూ ఉంటుంది . అందులో కూడా అంతా ఫ్లోర్ నే ఉంటుంది సీట్లు వుండవు . యోగా లవర్స్ ఆ పిల్ల విమానం లో ఎక్కి యోగా ని లవ్ చేయాలి అన్నారు . ఇందుల ఎక్కినా అనేక మంది శవాసనం వేయటానికి మొగ్గు చూపారు . విమానాల కంపెనీ కి నష్టాలు వచ్చినా కానీ ఇదీ దిగ్విజయం ఐంది .

ఇక ఓడలు మిగిలి వున్నాయికదా ? వాళ్ళ దగ్గర చచ్చినంత జాగా వుంది . అయినా కానీ వారు కూడా ప్రిస్టేజి కి వోయి , పెద్ద ఓడ ఫధి చిన్న పడవలు తగిలించి అందులో యోగా చేసుకోవచ్చు అన్నారు .

సైకిల్ వాళ్లకు , స్కూటీ ల వాళ్లకు కార్ల వాళ్లకు , బండ్ల వాళ్లకు యోగా వద్దా ? అనే కొశ్చన్ వచ్చింది . అప్పుడు ప్రతి 25 కిలోమీటర్లకు ఓ ఖాళీ లారీని పెట్టాఋ . యోగా చేసుకునే వారు ఆ లారీ బాడీ లోకి ఎక్కి కూచుని యోగా చేసుకోవచ్చు అన్నారు .

ఇట్లా యోగా ప్రియులందరూ సంతోషించే విధంగా యోగా గ్రాండ్ సక్సెస్ ఐంది .

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కాల్పనిక కధ .

ఏది ఎట్లా వోతే మనకేంటి కానీ – ఇవాళా వరల్డ్ యోగా డే అని గుర్తు చేసున్నాను .

3. సంధ్యా దీపాలు **08-06-26**

ఇవాళ ఒకపని చేస్తూ ఉంటే గతించిన నా భార్య , నా తల్లి ఏకకాలంలో గుర్తుకు వచ్చారు . అత్తా కోడళ్ళకు పడదు కదా? మరి ఎట్లా కలిసి వచ్చారు ? అనుకుంటే - స్త్రీలందరికీ ఇష్టమైన ఒక విషయం మీద ఏ అత్తా కోడళ్ళకు పొరపొచ్చాలు ఉండవని చెప్పటానికి వచ్చారు కావచ్చు .

ఏ ఇంట్లో అయినా సరే అత్తాకోడళ్లకు ఎన్నో విభేదాలు , తగాదాలు తన్నులాటలు ఉంటాయి . ఎన్ని ఉన్నా కానీ కానీ, సంధ్యా దీపం వెలిగించాలి లేదాయే సంధ్య వేళ కాగానే కరెంటు లైట్లు వెలిగించి ఇంటిని కాంతితో నింపాలి అనే విషయము మీద అత్తా కోడళ్ళు తప్పక ఒక్క తీగమీద నే నడుస్తారు . దీపం వెలిగించటం లక్ష్మీ దేవిని ఇంటిలోకి ఆహ్వానించటం కావచ్చు . మా చిన్నతనం లో అయితే ఎవరన్నా మా అమ్మని పలకరించి “ ఇంకా సంధ్యా దీపం వెలిగించ లేదుటే ?” అని అడిగే వారు . మొగవారు అయితే సంధ్య వేళ కల్లా ఇంట్లో దీపము వెలుగక పోతే భార్యలను గదిమే వారు. అట్లా గదిమినపుడు ఆడవారు ఏమంటానికి వీలు లేదు . ఎంత సివంగి అయినా సరే.

సంధ్యా దీపం వల్ల డబ్బునిచ్చే లక్ష్మి ఏ కాకుండా ధైర్య లక్ష్మి కూడా ఆడవాళ్ల లోకి ప్రవేశిస్తుంది నేను నమ్ము తాను .ఆ దీపం వెలుగులో వారు అన్ని భయాలనూ జయించి , బయటికి వెళ్లిన భర్త పిల్లలు సకాలంలో ఇంటికి తిరిగి వస్తారు అనే ధైర్యాన్ని పొందుతారు .ఇదే వారి జీవితం లోని ప్రతి రోజులో వుండే కీలక ఘట్టం . మనం అర్థం చేసుకోవాలి .

ఈ ధైర్యం కోసమే నా తల్లి సంధ్య దీపాలు వెలిగించేది . నా భార్య కూడా ఇందుకే వెలిగించేది . నా భార్య వున్నపుడు సాయంత్రం పూట ఇంట్లో వున్నా లైట్స్ అన్నీ ఆన్ చేసి పెట్టేది . మొదటిలో నేను ఆమెను కసురు కునే వాడిని . క్రమంగా నేనే తెలుసుకున్నాను . ఆమె ఆ దీపాలను , తనలో కలఅనారోగ్యపు భయాలను , నేను, పిల్లలు త్వరగా ఇంటికి రాక పోవటం వల్ల కలిగిన భయాలను జయించటానికి వాడుకునేదని .

ఆమె ఇంటినిండా లైట్లు వేయటం మాకు బాగా అలవాటు ఐంది . ఆమె మరణం తరువాత , ఆమె గుర్తుగా యింటినిండా లైట్లు వేస్తాను . ఆమె వున్నపుడు ఏ లైట్లు వెలిగి ఉండేవో అవన్నీ అట్లాగే వెలిగించి వుంచుతాను . నేను కూడా ఆమెలాగానే ఎదో ఒక భయాన్ని జయించటానికి అనే లైట్లను వెలిగిస్తాను అనిపిస్తుంది .

నా భార్య తప్పక నిరంతరం వెలిగించి ఉంచే లైటు ఒకటి, వైర్లు కాలి చెడిపోయింది . ఇవాళ నేనే పూనుకుని కొత్తలైటు తగిలించాను . అప్పుడు ఈ దీపం వెలగగా అందుకు సంతోషించినట్లు నా భార్య రూపం నాకు గోచరమైంది . అప్పుడే ఇట్లా తెలిసింది “ ఏ ఆడవారైనా సరే , తమ కుటుంబం తమను కలకాలం గుర్తు చేసుకోవాలంటే సంధ్యా దీపాలు వెలిగించటానికి ప్రాణం పెట్టాలని . ఆమె అట్లా చేసింది కాబట్టే నేనిప్పుడు సంధ్యా దీపం వెలిగించి ఆమెను తిరిగి చూడగలిగాను .

ఈ సంధ్యా దీపం తో నా తల్లి కూడా కనపడింది అని చెప్పాను. నా చిన్నప్పుడు నా తల్లి సంధ్యా దీపాలు వెలిగించింది కాబట్టే - నేడు ఈ నాడు సంధ్యా దీపం వెలిగించగానే ఆమె కూడా నాకళ్ళకు కట్టింది.ఎవరికైనా ఇట్లే జరుగుతుంది కావచ్చు . సంధ్యా దీపం పెట్టిన తల్లి మొదటిగా పిల్లల కోసమే ఎదురు చూస్తుంది అని తెలుసుకుంటే –సంధ్యా దీపం వెలిగిన ప్రతి సారీ, ప్రతి వారికీ తమ తల్లులే గుర్తుకు వస్తారు .

మా అమ్మ లేదా ఆమెవంటి వారు కిరోసిన్ దీపాలు వెలిగించే వారు . ఆ దీపాలకు వున్నా గాజు చిమ్నీలను శుభ్రం చేయటం కోసం దానిలో ఇంత ముగ్గు పిండి పోసి తుడిచేది . మేము స్కూల్ నుండి తిరిగి వచ్చే సరికి ఆమె ఆలా చేస్తూ ఉండేది . ఒకవేళ మేము వచ్చే సరికి ఆమె ఆ కార్యక్రమం పూర్తి చేసిందా మాకేదో పండగ వున్నట్లే . ఆమె మేము రాగానే దీపము వెలిగించి
ఆ వెంటనే ఆమె చేసిన అప్పచ్చులు మా చేతిలో పెట్టేది . ఇది కాదంటే ఆమె వెళ్లే పేరంటానికి మమ్ము వెంట తీసుకు పోయేది . ఆ రోజుల్లో పిల్లలు వెంట లేకుండా స్త్రీలు పేరంటాలకు విందులకు వెళ్లేవారు కాదు . పిల్లలను వెంట తీసుకు రాకుండా తల్లులు వస్తే విస్మయ పడేవారు “ ఇదేమి పనే ?” అంటూ.
అదీ ఇదీ కాదంటే– మా అమ్మ సంధ్య దీపం ముందుగా వెలిగించి పెట్టింది అంటే – మేము గబగబా తిని ఈ సాయంత్రం సినిమాకి వెడుతున్నాము అని కూడా ఉండేది .

సంధ్యా దీపం చుట్టూ నా తల్లి, నా భార్య ఏర్పరుచుకున్న అలవాట్ల వల్లనే ,

ఓ దీపం వెలిగిఅప్పుడల్లా వారు నా మనస్సులోకి వస్తారు . కలకాలం తన తరఫున ఓ కుటుంబపు జ్ఞాపకం వుండాలని కోరుకునే వారు , ఒకరు చెప్ప కుండానే, భగవంతుని ప్రేరణతో   సంధ్యా దీపాలు వెలిగిస్తూ ఉంటారని నేను ఇప్పటికి   తెలుసుకున్నాను .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ మనోగతం

నా తల్లి పేరు సావిత్రి. భార్య ఉమా దేవి.

రాజా రవివర్మగారని భారతీయులకు ప్రాతః స్మరణీయులు వున్నారు . ఆయన " అదుగో నాన్న వస్తున్నారు" అనే సుప్రసిద్ధ పెయింటింగ్ వేశారు , అందులో ఒక స్త్రీ దీపం వెల్తురులో ,{దీపం చిత్తరువులో కనపడదు. ఆ లైట్ అండ్ షేడ్ ఎఫెక్ట్ ని బట్టి అక్కడ ఒక దీపం ఉందని నా నమ్మకం }   బిడ్డను చంక కెత్తుకొని " అదిగో నాన్న వస్తున్నారు" అని చెబుతూ బిడ్డను వీధిలోకి చూడమంటూ ఉంటుంది. ఇది అంతర్జాతీయంగా ప్రసిద్ధి పొంది, భారతీయ స్త్రీల హృదయాన్ని ప్రపంచానికి చాటిన పెయింటింగ్ . ఒకదీపం వెలిగించి దానితోనూ పిల్లలతోనూ కలిసి ఇంటాయన కోసం ఎదురు చూసే స్త్రీల సౌందర్యము వేయిరెట్లు ఇనుమడిస్తుంది అని ఆ చిత్తరువు చెపుతుంది . ఇప్పటి స్త్రీలకు ఈ సౌందర్య చిట్కా తెలుసుననుకోను .

నేను నా భార్యను నా భార్యగా కాకుండా నా పిల్లలని పెంచిన తల్లి అనే భావంతో ప్రేమించి స్మరించుకుంటాను.



2.తొక్కలో వ్యాపారం   06-06-26

మీవూరు సందుల్లోకి , గొందుల్లోకి, వచ్చినట్లే , మావూళ్ళో అంటే అమరావతి లో ఒకడొస్తాడు . వాము వాటర్ అండీ , అల్లం మురబ్బా నండీ . కడుపు నెప్పులకు , అజీర్తికి , మలబద్దకానికి , పులి త్రేన్పులకూ , వళ్ళు నెప్పులకూ నేచురల్ వైద్యం అండీ - రండి కొనండి - బండెల్లి పోతోతోంది అని అరుస్తాడు .ఇతడు నెలకు రెండు మూడు సార్లు వస్తాడు . వ్యాపారం బాగుడకపోతే ఎందుకొస్తాడు ? అనుకుందాము .

పై వాడే అనుకుంటాను ఒకనాడు మా సందుల్లోకి వచ్చి " మా గురువు గారు మంత్రించి ఇచ్చిన విభూది అండీ . దడుపు జ్వరాలకూ, గ్రహశాంతికి , గృహ శాంతికి వాడండి , ఇది శాఖిని , డాకినీ , గాలి దయ్యాలా పాలిట రామ బాణమండీ , మూడు పూటలా నుదుట

పెట్టుకుంటే మృత్యుమ్ జయమండీ .. పొట్లం 100 రూపాయలేనండి … మీరు ఏ క్షేత్రమూ పోనక్కరలేదు .. ఏ గురువునూ కొలవక్కరలేదు" అంటూ తిరిగాడు . మాసందులో ఓ పాతిక పొట్లాలదాకా అమ్మాడు. ఇతడు నెలకు మూడు నాలుగు సార్లు వస్తాడు . వ్యాపారం బాగుడకపోతే ఎందుకొస్తాడు ? అనుకుందాము .

పై వాడే అనుకుంటాను- ఈ సారి వచ్చి " మామిడి పండ్లమ్మా మామిడి పండ్లు. కాయ తిని తొక్క మాకిస్తే కాయ ఫ్రీ అండీ " అని అరిచాడు .

ఇదేందో చూద్దామని నేను వెళ్లి వివరం ఏమిటని అడిగాను . వాడు ఇట్లా అన్నాడు " గురువుగారూ .. పండ్లు కిలో 100 అంటే మార్కెట్ రేట్ ఏ నండి.
మీరు నాదగ్గర పండ్లు కొని అవి తిని ఆ తొక్కలు, టెంకెలు వడియాల్లాగా
గలగలా లాడేట్లు ఎండపెట్టి తిరిగి నాకేస్తే మీకు వాటికి కిలో 200 చొప్పున కొంటానండి . ఇట్లా మీకు ఈ మామిడి కాయలు ఫ్రీగా వచ్చినట్లు . ఈ మామిడి తొక్కలకు టెంకెలకు , , ఫేస్ క్రీమ్ లు ,ఐసు క్రీములు , మామిడికాయ పచ్చడులు చేసే వారినుండి పెద్ద డిమాండ్ ఉందండీ . అందుకని … " అన్నాడు .

నేను అతని దెగ్గర ఒక ఐదు కేజీలు కొంటే , నేను ఐదు కేజీలు కొన్నట్లు ఒక కాగితం రాసి నాకిచ్చాడు . తాను తొక్కలు తిరిగి కొనేప్పుడు ఈ కాగితం రుజువు కోసం చూపంచాలి అన్నాడు . మీరు వేరే చోట పళ్ళు కొని ఆ తొక్కలు నాకిచ్చినా తీసుకుంటాను అన్నాడు . దేనికైనా మీరు న కస్టమర్ అవటమే ముఖ్యము అన్నాడు .

సరే అని నేను ఒక ఐదు కేజీలు తీసుకుని – తిన్నగా తిని– తొక్కలు ఎండవేసాను .

ఊరంతా ఇట్లే చేసి ఉండవచ్చు . కానీ అది నేను చూడలేదు . కానీ నన్ను చూసి మా సందు లో వారంతా ఇట్లాగే చేయటం నేను చూసాను . మామిడి తొక్కలు ఎండినాక 100 గ్రాములు కూడా కాలేదు . సరే ఇది కాదు పని అని పరాయి ఊర్లకు కాలినడకన వెళ్లి అక్కడ వీధులవెంట నడిచి , రోడ్లపక్కన పారవేసిన మామిడి తొక్కలను ఏరుకొచ్చాను . ఎండపెట్టాను .సోలార్ ఎనర్జీ ని సొమ్ము చేసుకోవటమేకదా ? అని .

మామిడి తొక్కల కోసం ఎంతో కష్టపడ్డాను. ఆ బిజినెస్ పై ఎంతో ఆశపడ్డాను . కానీ – ఆ సీజన్ లో కాయలు అమ్మి మాతో కొనిపించిన వాడు ఈ సీజన్ ఐ పోతున్నా కానీ పత్తా లేడు .

"ఏంటీ తొక్కలతో బిజినెస్" అని వాడు అనుకున్నాడెమోఏమో మనకు తెలీదు . కానీ వాడి కోసం ఎదురు చూపులు చూసి చూసి " ఏంటీ తొక్కలో బిజినెస్" అని మేము నిరాశ పడ్డాము . ఇప్పుడు నా దగ్గర ఓ పెద్ద బస్తాడు తొక్కలు

బిజినెస్ కోసం ఆశతో ఎదురు చూస్తున్నాయి .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ .

1ఆ యుద్ధము ఎందుకు ఆగటం లేదు ?   **04-06-26**

ఆ యుద్ధము అంటే యుక్రెయిన్ - రష్యా యుద్ధము గురించి మాట్లాడుతున్నాను. రష్యాకు యుక్రేన్ కు 2014 నుండి ఏవో గొడవలు ఉండగా , అది feb 2022నుండి ఒక యుద్ధంగా మారింది .

ఏ దేశపు ప్రధాని / అధ్యక్షుడు అయినా తన మనస్సులో ఒక నిర్దిష్టమైన లక్ష్యం లేకుండా యుద్ధానికి దిగడు అని , అలాగే ప్రంపంచ దేశాలతో చెప్పుకోవటానికి సరి ఐన కారణము అనేది ఎదో ఒకటి లేకుండా యుద్దనికి దిగరు అని కూడా మనం గుర్తుంచుకోవాలి.

రష్యా అధ్యక్షుడు పుతిన్, ఒక సారి ఒక అమెరికన్ విలేఖరికి ఇంటర్వ్యూ ఇస్తూ , “జెర్మనులతో పొత్తు పెట్టుకొని , రష్యన్లను చంపి వేసిన ఉక్రేనియన్లను సహించేది లేదని, ఉక్రేన్ లో రష్యన్లకు వ్యతిరేకంగా పని చేసే వారిని ఏరిపార వేయటమే తన లక్షం అని చెప్పుకొచ్చారు . ఈ మనోగతం తోనే అయన యుద్ధానికి దిగారు అని తోచి , ఆ ఇంటర్వ్యూ లో అయన అన్న మాటలకు మూలము ఏమిటా ? అని అలోచించి ఇలా తెలుసుకున్నాను . ఆర్యులు అనే వారు ఒకనాటి రష్యా లోని భూభాగము ఐన ఈనాటి ఉక్రేన్ నుండి బయలు దేరారు అనేది శాస్త్రవేత్తలు ఎందరో ఒప్పుకున్న విషయము . దీనినిబట్టి ఉక్రేన్ భూభాగము ఆర్యులదేనని , కాబట్టి – ఆర్యులు కాని వారిని ఉక్రేన్ భూభాగము నుండి వెళ్ళ కొట్టాలని హిట్లర్ నిర్ణయించుకున్నాడు . ఇదే కారణంతో హిట్లర్ రెండో ప్రపంచ యుద్ధ సందర్భంగా June 22, 1941, రష్యా పై దాడికి వెళ్ళాడు .
రెండో ప్రపంచ యుద్ధము రోజుల నాటికి ఉక్రేన్ లో 32 నుండి 33 లక్షల మంది సాల్విక్ లు అనే ప్రజలు { వీరు ఆ నేలమీద మొదటినుండీ వున్నవారు అనగా నేటివ్ పీపుల్ } 2.7 million లమంది jews ఉండేవారు . ఈ jews అనే ప్రజలు ఉక్రేన్ కి నేటివ్ పీపుల్ కాదు . ఎప్పుడో ఒక వేయి సంవత్సరాల క్రితం యుక్రేన్ లోకి   వలసలు వచ్చారు . ఇట్లా అని స్పష్టమైన చారిత్రక సాక్షాలు వున్నాయి . ఎందుకు వచ్చారు అంటే ?. క్రిస్టియన్లకు jews కి మతపరమైన శత్రుత్వాలు వున్నాయి . క్రిస్టియానిటీ వారు తమ పై పెట్టిన ఆంక్షలను తట్టుకోలేక jews జాతి వారు యుక్రెయిన్ లోకి వచ్చారు . అట్లాగే ఫ్రాన్స్ మరియూ జెర్మనీ దేశాలలోకి కూడా వలసలు పోయారు . ఉక్రేన్ లోని వచ్చిన jews ఒక మైనారిటీ గ్రూపు ప్రజలుగా మారారు ..

ఇక మొదటి ప్రపంచ యుద్ధములో - జెర్మనీ ఓడి పోవటానికి , తమ దేశంలో ప్రవేశించిన jews జాతి ప్రజలు చేసిన దేశ ద్రోహమే కారణము అని హిట్లర్ కు గట్టి నమ్మకం ఉండేది. అతిగా కలిగిన దేశాభిమానంతో రగిలి పోతున్న హిట్లరుకు, jews ఆ రకంగా బద్ధ శత్రులైనారు.
రెండో ప్రపంచ యుద్ధకాలం నాటికి రష్యా భూభాగమైన యుక్రెయిన్ లో అక్కడి స్థానికులైన సాల్విక్ లు అనే జాతి ప్రజలు మరియూ వలస వచ్చిన jews అన్న ప్రజలు, మరి కొన్ని ఇతర జాతి ప్రజలూ కలిసి నివసిస్తూ వున్నారు .
నాజీ హిట్లర్ కు కొన్ని ఉద్దేశాలు ఉండేవి . అందులో ఒకటి – ఆనాటి రష్యన్ ఉక్రేన్ లో వున్న Jews అనే ప్రజలను తొలగించి అందులో ఆర్యులను అంటే తన జర్మన్ లను నింపటం . దీనికి Lebensraum అని పేరు . అనగా ఆర్యులు నివసించేందుకు అదనపు స్థలాన్ని (Living Space) కల్పించటం అని అర్థము. రెండో ప్రపంచ యుద్ధకాలం నాటికి ఉక్రెయిన్ లో వున్న jews ని అక్కడనుండి తొలగించి {చంపి} వారి జాగాను Living Space ను ఆర్యులైన జర్మన్లకు ఇవ్వాలనేది హిట్లర్ ప్లాన్.
రెండు - Generalplan Ost: జనరల్ ప్లాన్ ost అనగా ఉక్రేన్ లో వుండే jews ప్రజలనందరినీ అక్కడనుండి ఎక్కడికో పంపి వేసి { బహుశా డెత్ లోకి} వారు ఖాళీ చేయగా వచ్చిన భూమిని జర్మన్ ప్రజలకు ఆహారాన్ని ఇచ్చే పంట భూమిగా వాడుకోవాలి అని .
Generalplan Ost: అన్న పధకం కింద, హిట్లర్ , ఉక్రేన్ ల వున్న jews ప్రజల మీద mobile killing squads ద్వారా తుపాకి కాల్పులు జరిపించాడు . దీనికి the "Holocaust by Bullets " అని పేరు. ఈ కాల్పులలో- కేవలం రెండు రోజులలో 33771 మంది jews చనిపోయారు అని లెక్క . { పుతిన్ మాట్లాడుతున్నప్పుడు దీనిగురించి కొన్ని క్లిప్పింగ్స్ చూపించారు }
రెండో ప్రపంచ యుద్ధకాలం నాటికీ ఉక్రేన్ రష్యా లోని భూభాగము . స్వతంత్ర దేశము కాదు . కాబట్టి ఉక్రేన్ లోవున్నా ప్రజలు అందరూ , అనగా jews తో కూడా కలుపుకొని , అందరూ రష్యన్ పౌరులే. రష్యన్ పౌరులకు, ఈ jews ప్రజల పట్ల ఏ వ్యతిరేకతా , తగాదా ఉండేది కాదు .
మరి, ఉక్రేన్ లో నివాసము ఉంటూ, రష్యన్ పౌరులుగా వున్నా jews ని – జర్మనీ నుండి వచ్చిన హిట్లర్ మనుషులు ఎలా చంపగలిగారు ? అని ఆలోచిస్తే ఉక్రేన్ లోపలి నుండి జెర్మనీకి సాయం అందక పోతే అది సాధ్యం కాదు కదా అని తోస్తుంది . నిజానికి కూడా అలానే జరిగింది .
రెండో ప్రపంచ యుద్ధకాలము నాటికి ఉక్రేన్ కి స్వాతంత్ర దేశము కాదు . రష్యాలోని ఒక భూభాగము . కానీ , రష్యానుండి యుక్రెయిన్ కి స్వాతంత్రము సంపాదించి దానిని స్వతంత్ర దేశంగా చేయాలని OUN-B (Organization of Ukrainian Nationalists) అనే సంస్థ ప్రయత్నం చేస్తూ ఉండేది . వీరికింద Ukrainian Insurgent Army అనే మిలటరీ యూనిట్ ఉండేది . వీరు జెర్మనీ వచ్చి రాష్యా ని ఓడిస్తే , తమకు స్వతంత్ర దేశము లభిస్తుందన్న ఆలోచనతో జెర్మనీ వారికి స్నేహ హస్తం అందించారు - వీరు తమ స్నేహానికి సూచికగా , తమ భూభాగం లోని jews ని తొలగించి వేయటానికి జెర్మన్లకు సహకరించారు ., . దానితో

జెర్మనీ వారు యుక్రెయిన్ లోని రష్యన్ పౌరులైన 33771 jews ని చంపగలిగారు . ఈ చంపి వేత కేవలం రొండు రోజుల్లో జరిగింది .
పై సంఘటన చూసినపుడు , రష్యాలో ఒక భూభాగమైన ఉక్రేన్ లోనే ఉంటూ , రష్యాకు వ్యతి రేకంగా జెర్మనీ తో చేతులు కలిపిన యుక్రెయిన్ వారు మొత్తము USSR కె దేశద్రోహులు అవుతారు కదా ? అంటే ఉక్రేన్ రష్యా దేశానికి శత్రు పక్షం లో చేరినట్లే కదా ? యుక్రేనియన్లు ఇలా దే శ ద్రోహం చేయక పోతే జెర్మనీ రష్యాలోకి అడుగు పెట్టగలిగేదా ? జెర్మన్లు ఉక్రేన్ లో కాలూని, రష్యా మీద యుద్ధము చేస్తూ 15 లక్షల మంది రష్యన్లు మరణించటానికి కారణమైనారు .దీనికి భాద్యులు ఎవరు ? ఉక్రేనియన్లు కాదా ? ఇలాంటి చరిత్రకపు నేపధ్యం తో రష్యా అధ్యక్షుడు పుతిన్ యుక్రెయిన్ ని రష్యా యొక్క ముఖ్య సెత్రువుగా చూస్తూ ఉంటాడు .
కాలక్రమేణా Organization of Ukrainian Nationalists అనే పార్టీ అనేక విభాగాలుగా విడి పోయింది . ఇప్పుడు ఉక్రేన్ అధ్యక్షుడిగా ఉన్న జెలెన్స్కీ Servant of the People పార్టీ అనే దానికి నాయకుడు . ఈ పార్టీ కి Organization of Ukrainian Nationalists అనే పార్టీ లోనుండి వచ్చిన కొన్ని ముక్కల నుండి రాజకీయ సపోర్ట్ ఉందని రష్యా ఆరోపణ . ఉక్రేన్ లో వుండే రష్యన్లు , ఉక్రేన్ తిరిగి రష్యాలో ని ఒక భాగంగా మారాలని కోరుకుంటారు . సహజంగానే, యుక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ దీన్ని వ్యతిరేకిస్తాడు .ఉక్రేన్ ని ఒక స్వతంత్ర దేశంగా చేయాలనే ఉద్దేశ్యం తో నెలకొన్న Organization of Ukrainian Nationalists అనే పార్టీ సిద్ధంతాలను ఇప్పటికీ ఆచరించే వారు - ఉక్రేన్ మళ్ళీ రష్యా లోని భూభాగము కాకుండా ఉండేదుకు గానూ జెలెన్స్కీ కి మద్దతుగా వుంటారు . ఇట్లా చూసినపుడు జెలెన్స్కీ రష్యా కు దేశద్రోహం చేసిన వారి చేతిలో ఉన్నట్లు .
జెలెన్స్కీ వెనుకాల Organization of Ukrainian Nationalists అనే పార్టీ లోని కొందరు పెద్దలు వున్నారని , వారు ఉక్రేన్ లో నివసించే రష్యన్లకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ , రష్యన్లకు తమ సొంత గడ్డ మీదనే { ఉక్రేన్ రష్యా లో భాగంగా వున్నపుడు అందులో పుట్టిన రష్యన్లకు అది సొంత గడ్డనే కదా ?} స్తానం లేకుండా చేస్తున్నారు అని ,--- Organization of Ukrainian Nationalists అనే పార్టీ వారు ఇంతకు మునుపు jews ని చంపటంలో జెర్మనీకు సహాయం చేసిన విధంగానే – ఇప్పుడు , ఉక్రేన్ లోని రష్యన్ లను ఏరి వేసేటందుకు జెలెన్స్కీకి సాయం చేస్తున్నారని పుతిన్ ఆరోపణ .
అందువల్ల యుక్రెయిన్ లో వున్న రష్యన్లకు , రష్యా మరియూ ఉక్రేన్ తిరిగి ఏకం కావటానికి వ్యతి రేకిగా వున్నా జెలెస్కీమరియూ అతని వెనుక వున్న వారిని ని గద్దె దింపే వరకూ లేదా చంపేంత వరకూ యుద్ధము ఆపేది లేదని పుతిన్ మనసులోని మాట . అందుకే యుద్ధము ఆగటం లేదు .
రచన సేకరణ వివరణ - వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి .